క్లుప్తంగా

ఘనంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే



చిన్నారుల ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే

ఏలూరు టౌన్ : అంగన్‌వాడీ ప్రీ స్కూల్ వార్షిక గ్రాడ్యుయేషన్ డే తంగెళ్లమూడి యాదవనగర్ సుద్దబడి స్కూల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏలూరు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు నున్న స్వాతి శ్రీదేవి, దేవరకొండ శ్రీనివాస్ హాజరై చిన్నారులను దీవించారు. చిన్నారులంతా భవిష్యత్‌లో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీడీపీఓ పద్మావతి, సెక్టార్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, హెచ్‌ఎం ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శశి విద్యార్థుల ప్రతిభ



జి.నాగరాజన్



వి.సాయిశృతి

ఏలూరు (టూటౌన్): జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శశి విద్యార్థులు ప్రతిభ చూపారు. శశి ఏలూరు క్యాంపస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని శశి విద్యాసంస్థల అధినేత బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ తెలిపారు. ఓపెన్ కేటగిరి విభాగంలో జి.నాగరాజన్ (ఓబీసీ) కేటగిరిలో 95.96. వి.సాయిశృతి (ఎస్టీ) 93.89 పర్సంటైల్‌తో జాతీయ స్థాయిలో 1300 ర్యాంకు, 583 ర్యాంకులు సాధించారని చెప్పారు. విద్యార్థులను కళాశాలల వైస్ చైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, అకడెమిక్ డైరెక్టర్ మేకా క్రాంతి సుధ, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

2న రైతు కూలీ సంఘం జిల్లా మహాసభ

ఏలూరు (టూటౌన్) : ఏపీ రైతు కూలీ సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మహాసభ మే 2న ఏలూరులో నిర్వహించనున్నట్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే భాష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక షాదీఖానా ప్రాంతంలో నిర్వహించే ఈ మహాసభకు రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కుంజం రామారావు, రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, కార్యదర్శి ఎంఎస్ నాగరాజు, డి.వర్మ, యు.వీరబాబు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. మహాసభను విజయవంతం చేయాలని కోరారు.



ఏలూరు నగరంలో వర్షం దృశ్యాలు







ఎండ.. వాన.. ఉపశమనం

గత కొన్ని రోజులుగా ఎండ, ఉక్కబోతతో అల్లాడుతున్న నగర ప్రజలకు కాస్త ఉపశమనం కలిగింది. వాతావరణం ఒక్క సారిగా చల్లబడింది. ఏలూరులో శనివారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశంలో మేఘాలు కమ్మి చల్లటి గాలి వీచి ఒక మోస్తరు వర్షం పడింది. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలో కురిసిన వర్షానికి సంబంధించి దృశ్యాలు ఇవీ.

– సాక్షి ఫొటోగ్రాఫర్, ఏలూరు





1 నుంచి ఉచిత యోగ, డ్రాయింగ్ శిక్షణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక ఏలూరు ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మే నెల 1 నుంచి 10వ తేదీ వరకు ఉచిత యోగా, డ్రాయింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సిద్ధరాజ్ తపోధనగిరి స్వామీజీ యోగా క్లాసులు నిర్వహిస్తారన్నారు. గాంధీ నగర్‌లోని 12 పంపుల స్కూల్‌లో ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు యోగా శిక్షణ, ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు డ్రాయింగ్ శిక్షణ ఉంటుందని తెలిపారు. పిల్లలు, పెద్దలంతా తరగతులకు హాజరుకావచ్చన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 94403 43499, 94401 61559లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

మేడే కార్యక్రమాల్లో పాల్గొనాలి

ఏలూరు (టూటౌన్): మేడే ఉత్సవాల్లో కార్మికవర్గంతో పాటు చేతివృత్తిదారులంతా పాల్గొనాలని ఏపీ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, జిల్లా కోకన్వీనర్ ఆగొల్లు వెంకట కృష్ణారావులు పిలుపునిచ్చారు. ఈమేరకు వారు శనివారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

అలరించిన కూచిపూడి నృత్యాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవాలు శనివారం స్థానిక వైఎంహెచ్‌ఏ హాలులో ఘనంగా నిర్వహించారు. నటరాజ స్వామికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ కూచిపూడి నర్తకురాలు, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత అహ్మదాబాద్‌కు చెందిన గురుస్మితా శాస్త్రి శిష్య బృందం ప్రశిత సురణ, వేణు ఆయాచిత్, జాస్మిన్ పాటిల్, జాహ్నవి అంబాలియాలు ప్రదర్శించిన ఆలయ సాంప్రదాయ నృత్యాలు, భామాకలాపం కూచిపూడి నృత్య ప్రదర్శనలు భారతీయ సంస్కృతికి నిలువుటద్దంలా నిలిచాయి.

న్యూఢిల్లీకి చెందిన కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యురాలు, కూచిపూడి నాట్య గురు, కళారత్న ఎస్‌పీ భారతి, ఏలూరుకి చెందిన ప్రముఖ నృత్య గురువు ఎ.నాగమణి బుద్ధదేవ్‌లను సంస్థ తరపున ఆత్మీయంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మాట్లాడుతూ కళ ప్రపంచానికి ఉత్తేజాన్ని ఇస్తుందని, కళాకారులు వాటికి మార్గదర్శకులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని నాట్య గురువులు పార్వతీ రామచంద్రన్, పసుమర్తి శ్రీవల్లి, యడ్ల సూర్యకుమారి, నీలి శర్వాణి, దువ్వి హేమసుందర్, సీహెచ్ లక్ష్మీ కుమారి, గండికోట రాజేష్, బలిజేపల్లి అక్షయ సుధలను సాబ్జి సత్కరించారు. కూచిపూడి నృత్య విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో వైఎంహెచ్‌ఏ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు యర్రా సోమలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కేవీ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కేకే గుప్తా, కోశాధికారి కానాల బాల వెంకట రమేష్, సహాయ కార్యదర్శి సీహెచ్ సాయి తేజ, అంబికా ప్రసాద్, వేణుగోపాలునాని, ఎంవీఎస్ నాగేశ్వరరావు, వైఎంహెచ్‌ఏ ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్యకాంతారావు, సహాయ కార్యదర్శి కేబీ రావు, దువ్వి హేమ సుందర్, బంక రామ్మోహనరావు, పి.కొండలరావు, బందా, తల్లాప్రగడ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి నృత్యాలు ప్రదర్శిస్తున్న గురుస్మితా శాస్త్రి శిష్యులు

ఎన్‌ఎంఎంఎస్‌తో ఉపాధి నిర్వీర్యం

ఏలూరు (టూటౌన్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి నేషనల్ మొబైల్ మానిటరింగ్ ఫొటో సిస్టం, రెండు పూటల పనిని తీసుకొచ్చిందని, ఈ సిస్టంను రద్దు చేయాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ కోరారు. స్థానిక పవరుపేటలోని అన్నే భవన్‌లో ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్.మహంకాళి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్లో రూ.30 వేల కోట్లు తగ్గించి ఉపాధి హామీ పీక నొక్కిందని విమర్శించారు. కుటుంబానికి 200 రోజులు పని దినాలు, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని కోరారు. యంత్రాలు, కాంట్రాక్టర్లను నిషేధించాలని, అవినీతికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ రక్షణ కోసం మే 4 నుంచి 13 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే యాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పి.మురళి,ఎం.హోలీ మేరీ, పి.లక్ష్మయ్య, సిహెచ్ మాధవ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రామకృష్ణ

సెల్‌ఫోన్ రిపేర్‌లో ఉచిత శిక్షణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా గ్రామీణ నిరుద్యోగ యువకులకు సెల్‌ఫోన్ రిపేర్‌లో 30 రోజుల ఉచిత శిక్షణ ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ డైరెక్టర్ వై.భాను ప్రవీణ్ తెలిపారు. 8వ తరగతి ఆపైన విద్యార్హత గల 19 నుంచి 45 సంవత్సరాల్లోపు వయసు గల గ్రామీణ ప్రాంత యువకులు అర్హులని, తమ వివరాలను ఫోన్‌ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 99485 65256, 95027 23561 నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

డీటీ చలపతికి పదోన్నతి



పదోన్నతిపొందిన చలపతిని సన్మానించిన తహశీల్దార్ సోమశేఖర్, తదితరులు

ఏలూరు రూరల్: ఏలూరు తహసీల్దార్ కార్యాలయ డిప్యూటి తహసీల్దార్ చలపతి పదోన్నతి పొందారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూ సంస్కరణల విభాగంలో తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం తహసీల్దార్ బి.సోమశేఖర్ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది, మండల సర్వేయర్, ఆర్‌ఐ, వీఆర్వోలు చలపతిని పూలమాల, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. వీరికి చలపతి కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలపై వినతి



డీఈఓకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డీఈఓ కార్యాలయంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, జేవీకే కిట్లు ఒకే విడతలో పాఠశాల పాయింట్‌కి చేర్చాలని, పాఠశాలల్లో వాచ్‌మెన్ పోస్టులను మంజూరు చేయాలని, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు గెద్దం సుధీర్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.రవికుమార్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, బీటీఏ నాయకుడు జి.వెంకటేశ్వరరావు, ఏపీటీఎఫ్ నాయకుడు ఎస్‌కే రంగావలి, ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గులోతు కృష్ణ, ఎస్‌టీయూ నాయకుడు పీబీవీఎస్‌ఎల్ నారాయణ తదితరులున్నారు.

జగనన్న కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



పైడిచింతపాడు జగనన్నకాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసిన దృశ్యం

ఏలూరు రూరల్: ఏలూరు మండలం పైడిచింతపాడు జగనన్నకాలనీలో శనివారం ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించారు. సుమారు రూ.40 లక్షలతో ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు స్తంభాలు ఏర్పాటుచేశారు. ప్రతి ఇంటికీ ఉచితంగా విద్యుత్ కనక్షన్ అందిస్తామని ఏఈ శ్రీనివాస్ చెప్పారు. మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సర్పంచ్ ముంగర తిమోతీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు ముంగర సంజీవ్‌కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రం.. భక్తజన సంద్రం

ద్వారకాతిరుమల: చినవెంకన్న దివ్య క్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో పాటు, విద్యార్థులకు పరీక్షలు ముగిసి సెలవులు మొదలవడంతో వేలాదిగా భక్తులు క్షేత్రానికి తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులతో ఆలయ పరిసరాలు కళకళలాడాయి. క్షేత్రంలో సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఏలూరుకు చెందిన పి.గణపతి రూ.1 లక్ష, కైకలూరుకు చెందిన కొత్తపల్లి నాగదార లక్ష్మీతేజ రూ.1,01,116 జమచేశారు. దాతలకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు విరాళం బాండ్ పత్రాలను అందించారు.

1న మేడే జెండా ఆవిష్కరణలు

ఏలూరు (టూటౌన్): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఒకటో తేదీన ఏలూరు నగర కమిటీ ఆధ్వర్యంలో 45 పారిశ్రామిక, కార్మిక కేంద్రాల్లో జెండా ఆవిష్కణ చేయనున్నట్టు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సోమయ్య తెలిపారు. సీఐటీయూ నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆటో డ్రైవర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశానికి సీఐటీయూ నగర అధ్యక్షుడు బి.జగన్నాథరావు అధ్యక్షత వహించగా, కార్యదర్శి వి.సాయిబాబు, జె.గోపి, కారు దుర్గారావు, లావేటి కృష్ణారావు, పి.వెంకటరమణ, కె.రజని, ఎ.ఉషారాణి, ఎ.ఇందిరాదేవి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఏలూరు (టూటౌన్): చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఏలూరు తహసీల్దార్ కార్యాలయ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ నాగమణి పేర్కొన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక నవాబుపేటలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ సమానంగా జీవించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు మేతర అజయ్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకమైన చట్టాలు ఇచ్చారని, వీటిని అతిక్రమిస్తే శిక్షార్హులవుతారని చెప్పారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ చాగంటి సంజీవ్, సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూ కె.త్రిమూర్తులు, మెప్మా సీఓ శ్యాంప్రసాద్, బోడా కిరణ్, సచివాలయ అడ్మిన్ కుమార్, వీఆర్‌ఓ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

బాల భవన్‌లో వేసవి శిక్షణ తరగతులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): విద్యాశాఖ ఆధ్వర్యంలోని జిల్లా బాలభవన్‌లో విద్యార్థులకు మే 1 నుంచి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్టు జిల్లా బాలభవన్ పర్యవేక్షకులు జి.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, టైలరింగ్ అంశాల్లో 45 రోజుల పాటు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఐదు నుంచి 16 సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న బాలబాలికలు అర్హులని, నిత్యం ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4.30 నుంచి 7.30 గంటల వరకు తరగతులు ఉంటాయని తెలిపారు. వివరాలకు పడమర వీధిలోని జిల్లా బాలభవన్‌లో లేదా ఫోన్ నెంబర్ 99892 07515లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

ఏలూరు (టూటౌన్): వసతి గృహంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా ఆరోగ్యకరమైన జీవితం కొనసాగించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి అన్నారు. స్థానిక శనివారపుపేట బాలుర వసతి గృహాన్ని రాజేశ్వరి శనివారం సందర్శించారు. బాలురకు అందుతోన్న వసతి, ఆహార పదార్థాలపై ఆరా తీశారు. వైద్య సదుపాయాలు, పరిశుభ్రత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో బాలురకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని వివరించారు. బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ మురళీధర్, ప్యానల్ లాయర్లు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	14	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	30	చిక్కుడు కాయలు	64
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	56
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	05-07
బెండకాయలు	24	కంద	48
పచ్చిమిర్చి	28	బీట్‌రూట్	40
కాకర కాయలు	40-44	కీరా దోస	34
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	70
బీరకాయలు (పందిరి)	40	అల్లం	130
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	34	పాలకూర	10
దొండకాయలు	16	చుక్కకూర	10
బంగాళదుంపలు	22	తోటకూర	10
ఉల్లిపాయలు	18	గోంగూర	07
గోరుచిక్కుడు	38	పుదీనా	05
దోసకాయలు	14	బఠాణి	--
అనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	56
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	26

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	20
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	14
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	31
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	16
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	06
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	11
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	06
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	19
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	17
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	31
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33
ఏలూరు - బెంగళూరు	14.00	4021	--
ఏలూరు -తిరుపతి	16.00	4830	30